# తెలంగాణ ప్రభుత్వము – రెవెన్యూ శాఖ
## జిల్లా కలెక్టరు, కామారెడ్డి గారిచే జారీ చేయబడిన
## ఫారం – ఎఫ్ ప్రకటన
## (రూలు- 7(C) చూడుము)

కలెక్టర్, కామారెడ్డి ఫైల్ నెం జి1/1816/2017 తేది 27.12.2017

జిల్లా గెజిట్, కామారెడ్డి నెం. 16 తేది 28.12.2017

రెవిన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి ఫైల్ నెం:ఎ/1049/2017 తేది: 12.12.2017

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ నెం.22 పథకం క్రింద కామారెడ్డి జిల్లా **తాడువాయి** మండలం కాలోజివాడి గ్రామములో ఉప కాలువ-1 త్రవ్వు నిమిత్తం ఎకరములు **3.21** గుంటల భూమిని ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూమి సేకరించుటకు నిర్ణయించి జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారి లేఖ నెం. జి1/1816/2017 తేది:26.09.2017 ద్వారా ప్రాథమిక ప్రకటన/ ఫారం – సి జారీ చేయబడినది. అట్టి ప్రకటన గెజిట్ సంఖ్య 06 తేది. 27.09.2017 ద్వారా ప్రకటించనైనది. అదే విధముగా తెలుగు దిన పత్రిక అంధ్రజ్యోతి మరియు ఆంధ్రభూమిలలో తేది 18.10.2017న ప్రకటించనైనది.

ఇట్టి ప్రకటనను అనుసరించి పరస్పర సంప్రదింపుల ద్వారా భూమి నష్ట పరిహారంను పొందుటకు ఈ దిగువ చూపిన భూ నిర్వాసితులు (భూ యజమానులు) వారి అంగికారమును తెలుపుతూ భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి, కామారెడ్డి గారి కార్యాలయములో జిల్లా సంప్రదింపుల కమిటీ ఎదుట తేది:15.11.2017 రోజున సాయంత్రము 4.00 గంటలకు హాజరైనారు.

I) భూ యజమానుల వివరములు

గ్రామము: కాలోజివాడి మండలము: తాడువాయి

| క్ర.సంఖ్య | భూ యజమాని పేరు | సర్వే.నెం | విస్తీర్ణము ఎ.గుంట | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | రేకేదర్ శ్రీనివాస్ తం. వెంకయ్య | 95 | 1.02 | |
| 2 | మంద రవీందర్ తం. శంకరయ్య | 96 | 2.19 | |
| మొత్తం | | | **3.21** | |

II) భూమితో సంబంధము కల ఇతరముల వివరములు: లేవు

పైన పేర్కొనబడిన వివరములపై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న చో అందుకు తగిన సాక్ష్యాధారముల యుక్తంగా ఈ ప్రకటన జారీచేసిన 7 రోజుల లోపు జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారి ఎదుట హాజరగుటకు గాను తెలుపనైనది.

భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి, కామారెడ్డి

సంయుక్త కలెక్టర్, కామారెడ్డి

జిల్లా కలెక్టర్, కామారెడ్డి